## ఎంఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ కోర్సు పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును ఈనెల 26వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 29వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## మే 11 నుంచి సెల్ట్ ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో మే 1 నుంచి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవీన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్రతీ ఏటా వేసవిలో నెలపాటు సర్టిఫికెట్ కోర్సును సెల్ట్‌లో నిర్వహిస్తారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్' పేరుతో ఆఫ్‌లైన్‌లో నిర్వహించే ఒక నెల కోర్సుకు పాఠశాల విద్యార్థులకు ఉదయం 8.15 గంటల నుంచి 9.45 గంటల వరకు ప్రత్యేక బ్యాచ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 30లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 79899 03001లో సంప్రదించాలని అన్నారు.



ఎల్బీనగర్ రింగ్‌రోడ్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతులకు నివాళిగా మలక్‌పేటలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

# పర్యాటకులపై ఉగ్రదాడి హేయం

## పలు ప్రాంతాల్లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మల దహనం.. మృతులకు నివాళి, కొవ్వత్తుల ర్యాలీ

మన్సూరాబాద్, ఏప్రిల్ 12: జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా పరిగణించి సదరు వ్య క్తులను శిక్షించాలని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి కో రారు. జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై దాడిని నిరసిస్తూ బుధవారం ఎల్బీనగర్ రింగ్‌రోడ్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చే శారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడికి పాల్పడిన నిందితులను ఉపేక్షించవద్దని, దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. మతం ఆధారంగా దాడులు చేస్తున్న ఉగ్రసంస్థలను భూస్థాపితం చేయాలన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన కుటుంబాలకు యావద్దేశం అండగా ఉంటుందని, అదేవిధంగా గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణ సహాయం అం దించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, పవన్ కుమార్, నవజీవన్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, బండారి భాస్కర్, నందికొండ గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మలక్‌పేటలో కొవ్వొత్తుల ర్యాలీ

మలక్ పేట : జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను తీవ్రంగా ఖండిస్తూ బీజేవైఎం హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మలక్‌పేట రిలయన్స్ ట్రెండ్స్ వద్ద నుంచి మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, అనంతరం తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉగ్రవాదులదాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో భరత్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి , సురేందర్ రెడ్డి, రమేశ్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్ జీ, లింగాల హరిగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, దినేశ్, సురేందర్, ప్రవీణ్, లక్ష్మణ్, రోహన్, సంతోశ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్ : కశ్మీర్‌లో జరిగిన దుర్ఘటన సందర్భంగా బుధవారం మధురపురి కాలనీ వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు భారీ ర్యాలీతో బయలుదేరి కోణార్క్ థియేటర్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ, పాకిస్తాన్ ఇస్లామిక్ జెండాను దహనంచేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అనంతచారి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసా చారి, ప్రవీణ్, శివ, చక్రి మోహన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు .



మూసారాంబాగ్ చౌరస్తాలో తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

## టూరిస్టులపై కాల్పులు దుర్మార్గమైన చర్య



బీఆర్ఎస్ నేత మహేందర్ రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 23 : జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరమని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాల్పుల్లో గాయాలైనవారు త్వరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. టూరిస్టులపై కా ల్పులు దుర్మార్గమైన చర్య అని వివరించారు. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అమాయకులను చంపడం దుర్మార్గ చర్య అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కు టుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో టెర్రరిస్టుల మరణకాండ పురరావృతం కాకుండా కేంద్రం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



జమ్ము కాశ్మీర్, అనంత్‌నాగ జిల్లా, పహల్గాంలోని బైనారస్ లోయలో పర్యా టకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా బుధవారం బడంగ్‌పేటలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణరెడ్డి , సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, తదితరులు

– బడంగ్‌పేట్, ఏప్రిల్ 23

## ఉగ్రవాదులను అంతమొందించాలి

కాప్రా, ఏప్రిల్ 23: కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం పర్యాటకులపై విచక్షణారహితంగా బుల్లెట్లతో దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తాలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు, తదితరులు

హయత్ నగర్, ఏప్రిల్ 23 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు కళాశాల గ్రంథాలయ సమాచార కేంద్రం, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌ను 'వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే'పై నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ బాబు తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రంథాలయ పాఠకులను, రచయితలను, ప్రోత్సహించేందుకు యునెస్కో ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ వరల్డ్ బుక్ డే 2025 థీమ్ రీడ్ యువర్ వే అనే నినాదంతో ప్రపంచ పుస్తక దినోత్సవం జరుపుతూ.. ప్రపంచ పాఠకులను, రచయితలను ప్రోత్సహిస్తూ ఈ అంతర్జాతీయ కాంపిటీషన్‌లో వివిధ దేశాల ఔత్సాహికులు పాల్గొన్నవారికి వెంటనే ఎల్రక్టానిక్ సర్టిఫికెట్ ఈ–మెయిల్ ద్వారా జారీ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంతర్జాతీయ క్విజ్ కాంపిటీషన్ బ్రోచర్‌ను అధ్యాపకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, యూజీసీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ మధు, స్టాఫ్‌క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, నరసింహ, మక్ల, యాదగిరిరెడ్డి, యాదగిరి, అవేస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యేలు





హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాతబస్తీకి చెందిన ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మలక్ పేట , యాకత్ పురా ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, మేరాజ్‌లు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల బూత్‌లో తమ ఓటును వేశారు.

– సైదాబాద్, ఏప్రిల్ 23

## బైక్ అదుపు తప్పి.. బాలుడు మృతి

మెహదీపట్నం, ఏప్రిల్ 23: బైక్ అదుపుతప్పి బాలుడు రోడ్డుపై పడి పడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంబాగ్ సాయిబాబా హోటల్ ఎదురుగా నివసించే భాగ్యవంత్(16) తన స్నేహితులతో కలిసి బైక్ పై దారుస్సలం వైపు వెళ్తున్నాడు. సీతారాంబాగ్‌లో బైక్ అదుపుతప్పి కిందపడడంతో భాగ్యవంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు అక్కడికి చేరుకుని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు అతడిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

## ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం



రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ విష్ణుప్రియ

కందుకూరు, ఏప్రిల్ 23 : నేదునూర్ ప్రభుత్వ మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విజయ దుందుభి మోగించినట్లు వివరించారు. బుధవారం పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ముస్కాన్ 992 మార్కులు, రమ్య శ్రీ 987, పూజిత 979, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో తేజస్విని 954, రమ్య 883, నవ్య 883, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో అశ్విని 902, సందీప్ 833, అక్షిత 833మార్కులు, ప్రథమ సంవత్సరంలో అక్షిత 455 మార్కులు , శివనందిని 452, సింధుజ 445, బైపీసీ ప్రథమ సంవత్సరంలో కావ్య 417, ఇష్రత్ 391, దివ్య 377, సీఈసీ మొదటి సంవత్సరంలో ఝూ నీ 464, దివ్య 455, బేగం 442 మార్కు లు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మంచి ఫలితాలు సాధించి, నీట్, ఎంసెట్‌లో కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన అనాథ గృహ విద్యార్థులు

ఆర్కే పురం, ఏప్రిల్ 22. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్ లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. హస్తినాపురంలోని శ్రీవిద్యా జూనియర్ కాలేజీలో ఎన్.ప్రశాంత్ 98.2 శాతం , విగ్నేష్ 90 శాతం, దిల్‌సుఖ్‌నగర్ లోని ఐడియల్ జూనియర్ కళాశాలలో ఆర్.ఈశ్వర్ 95 శాతం, బీఎన్ రెడ్డి లోని ఎన్నారై జూనియర్ కళాశాలలో స్టీవన్ 93 శాతం సాధించారు. ఈ సందర్భంగా గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ మాట్లాడుతూ.. ఈ నలుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల కోర్సులో ఉచితంగా అడ్మిషన్ లు ఇచ్చిన శ్రీ విద్యా, ఐడియల్, ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సైదాబాద్, ఏప్రిల్ 23: పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందడానికి సీఎం సహా య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నా రు. పాతబస్తీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అంద జే శారు. 92 మంది లబ్ధిదారులకు 33 లక్షల 9, 500 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 23 : ఆపదలో ఆదుకునే ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ నివాసి ప్రకాశ్ కుమారుడు రోహిత్ పటేల్ అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. చికిత్స సమయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో కార్పొరేటర్ సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దాంతో ఆయనకు రూ. 60 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును బుధవారం బాధితుడికి అందజేశారు. దినేశ్‌పటేల్, డివిజన్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## అజంతా రైల్లో చోరీ

కాచిగూడ, ఏప్రిల్ 23: అజంతా రైలులో చోరీ జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. విశాఖ పట్నంలోని సీతమ్మ పేటకు చెందిన బొట్ట అప్పలరాజు అజంతా రైలులో కాచిగూడకు వస్తున్నాడు. మార్గమధ్యంలో ముద్కే డ్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు అప్పలరాజు బ్యాగును దొంగిలించారు. అందులో 12 గ్రా ముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు కాచిగూడ రైల్వే పోలీ స్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వేస్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

# భూ భారతితో భూసమస్యలకు పరిష్కారం



హయత్‌నగర్‌లో జరిగిన సదస్సులో భూ భారతి చట్టంపై వివరిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చిత్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ , తదితరులు

హయత్ నగర్/ బడంగ్‌పేట్, ఏప్రిల్ 23 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి ద్వారా భూ యజమానుల సమస్యలు పరిష్కారం అవుతాయని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం హయత్‌నగర్ మండల కార్యాలయంలో, సరూర్‌నగర్ మున్సిపల్ వార్డులో, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో 'భూభారతి చట్టం – 2025'పై అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి కు టుంబానికి భూమి భరోసాగా నిలిచిందని, ఆ భూమిపై యజమానులకు హక్కు పత్రాలు అవసరమని పేర్కొన్నారు. భూముల క్రయవిక్రయాలు, గిఫ్ట్ డీడ్ లకు స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే రిజిస్ట్రేషన్లు చేపడతారని వెల్లడించారు. హయత్‌నగర్ మండల కార్యాలయంలో జరిగిన సదస్సులో ఇబ్రహీంపట్నం అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ అనంతరెడ్డి, హయత్‌నగర్ మండల తాసీల్దార్ జానకి, హయత్ నగర్, మనసురాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహా రెడ్డి, పీఏసీ సొసైటీ చైర్మన్ చామ కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది శ్వేతా రెడ్డి, నరసింహ యాదవ్, మల్లేశ్, వీరన్న, అలాగే.. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సదస్సులో అర్బన్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి , కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ తహసీల్దార్ ఇందిరా దేవి, డిప్యూటీ తాసీల్దార్ మణిపాల్ రెడ్డి, యాదగిరి, కమిషనర్లు సరస్వతి, జ్ఞానేశ్వర్, వెంకట్‌రామ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రశాంతి, జమీల్, భాగ్యనగర్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, డైరెక్టర్ బోయపల్లి గోవింద్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**కీసర, ఏప్రిల్ 23:** చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం నుంచి 27 వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ తెలిపారు. భక్తులకు నిత్యాన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, చలువ పందిళ్లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఈ వేడుకలను నిర్వహిస్తామన్నారు.గురువారం సాయంత్రం ఆలయ చైర్మన్ ఇంటి నుంచి స్వామివారిని చీర్యాల్ గ్రామంలో ఊరేగింపుగా ఆలయం వరకు బ్యాండ్ మేళాలు, ఊరేగింపుగా స్వామివారిని తీసుకొస్తారు. భక్తుల అధిక సంఖ్యలోహాజరు కావాలని ఆయన కోరారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 23: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధుడు (60) యాకత్పుర–ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య రైలు ఢీకొనడంతో వృద్ధుడు అక్కడక్కడే మృతి చెందాడు. బుధవారం సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి వివరాల కోసం 9948695948లో సంప్రదించాలని తెలిపారు.

## డీడీఎంఎస్ లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 30వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్: 83090 37134, 68058 95867 లలో సంప్రదించాలన్నారు.

## విదేశీ భాషల్లో డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఓయూలో వివిధ విదేశీ భాషల్లో డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో నాలుగు నెలల జూనియర్, సీనియర్ డిప్లొమా కోర్సులతో పాటు ఏడాది అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సును అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తరగతులను జూలై 7 నుంచి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు జూనియర్ డిప్లొమాలో చేరేందుకు అర్హులని, సీనియర్ డిప్లొమాలో చేరేందుకు కనీసం యాభై శాతం మార్కులతో జూనియర్ డిప్లొమా కానీ, యూజీలో సంబంధిత భాషను సెకెండ్ లాంగ్వేజ్‌గా చదివి ఉండాలని చెప్పారు. డిప్లొమాలో చేరేందుకు కనీసం యాభై శాతం మార్కులతో సీనియర్ డిప్లొమా పాసై ఉండాలని వివరించారు. దరఖాస్తులను ఆన్‌లైన్ విధానంలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు విదేశీ భాషల విభాగం కార్యాలయంలో గానీ, ఫోన్: 83310 41309లో గానీ సంప్రదించాలని సూచించారు. దరఖాసులకు జూలై 5న ఆఖరు అని చెప్పారు.

# రజతోత్సవ సభకు దండులా కదలాలి



చర్లపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

### పలు చోట్ల రజతోత్సవసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన కార్పొరేటర్లు

**చర్లపల్లి,ఏప్రిల్23:** వరంగల్‌లో నిర్వహించే బీఆ ర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు దండులా కదలాలని బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ పిలుపుని చ్చారు. డివిజన్ పరిధిలోని సిరీ గార్డెన్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రజతోత్సవ సభ సందర్భంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించి సభ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా పదేం డ్ల కాలంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అమ లు కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. డివిజన్ నుంచి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్‌గౌడ్, కనకరాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గిరిబాబు, ప్రభాకర్‌రెడ్డి, జయకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, రాజుగౌడ్, బాబు, బాల్‌రాజు, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి:** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా అల్వాల్‌లోని పార్టీ జెండా గద్దెలకు రంగులను కార్పొరేటర్ వేశారు. వెంకటాపురం లో నాయకులు సభా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల యాదగిరి గౌడ్, అనిల్‌కిశోర్, చంద్రశేఖర్, అరవింద్, శ్రీనివాస్, మహేశ్, సాజిద్, సతీష్, శ్రీనివాస్, మోసిన్, రాజు, ప్రభాకర్, బాలి, విజయశేఖర్, సదానంద్, వీరేష్, జమేదార్, నర్సింగ్, కన్న, జనార్దన్, తాజుద్దీన్ పాల్గొన్నారు.